GHMC hmda Growing Global TS-bPASS

MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com

SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments

వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.

GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions

H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ THE మిర్రర్ ®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
సోమవారం 19-05-2025 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

# చింతల్ చెరులో నర్సప్పకుంట
# మాయం

- నర్సప్ప కుంట ఆనవాళ్ళు లేకుండా చేసిన రియల్ వ్యాపారులు
- ఫామ్ ల్యాండ్ పేరుతో వ్యవసాయ భూములను గజాల్లో అమ్మకాలు
- గజం రూ.12 వేల చొప్పున ఫామ్ ల్యాండ్ గుంటలు అమ్మకం
- ప్రభుత్వ ఖజానాకు భారీ నష్టం.. చోద్యం చూస్తున్న అధికారులు



గ్రీన్ రేసిడెన్సీ వారి రియల్ మాయాజాలం

హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మే 18: చింతల్ చెరులో నర్సప్ప కుంట మాయం అయింది. మరి దాన్ని ఏ రియల్ ఎస్టేట్ డేగ తన్నుక పోయిందో తెలిసిన కూడ అధికారులు గమ్మున్న ఉండి పోయారు. గ్రీన్ రేసిడెన్సీ వారు రియల్ మాయాజాలం చూపి అందిన కాడికి దోచుకో అబ్బినకాడికి అమ్ముకో అన్నచందంగా ఉంది నర్సప్ప కుంట పరిస్థితి. నర్సప్ప కుంట ఆనవాళ్ళు కూడ లేకుండా చేశారు ఆ రియల్ వ్యాపారులు. ఫామ్ ల్యాండ్ పేరుతో వ్యవసాయ భూములను గజాల్లో అమ్మకాలు చేపడుతున్నారు. గజం రూ.12 వేల చొప్పున వ్యవసాయ భూములను పామ్ ల్యాండ్ పేరు చెప్పి గుంటలుగా అమ్ముతున్నారు. దానికి తోడు స్థానిక రాజకీయ నాయకుల అండతో, ఇరిగేషన్,

మిగతా 2లో

---

## ప్రజలందరికీ మెరుగైన వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యం

- అందుబాటులో ఉండి సేవలందించాలన్న కలెక్టర్
- ప్రభుత్వ ఆసుపత్రి సేవలుప్రజలు వినియోగించుకోవాలి
- వార్డులు, గదుల పరిశీలన, అందిస్తున్న సేవలపై ఆరా
- మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

2లో





## గుండాల మండలంలో
# దారుణ హత్య

2లో

- కుటుంబ హత్యే కలకలం సృష్టించింది అంటున్న నిపుణులు
- సుద్దాల సమీపంలో జున్ను బాయ్ అనే మహిళ దారుణ హత్య
- ఘటనస్థలికి చేరుకొని పరిశీలించిన డిసిపి అక్షాన్స్ యాదవ్
- వివరాలు సేకరిస్తున్న సీఐ , స్థానిక ఎస్సై పోలీస్ సిబ్బంది, క్లూస్ టీం - పోలీస్ జాగిలాలు

## రావిర్యాల సూరన్ గుట్ట ఎల్లమ్మ రోడ్డుకు త్వరలోనే మోక్షం

- గత ప్రభుత్వ హయాంలో అభివృద్ధి కోసం 2 కోట్ల నిధులుమంజూరు ౹ మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి
- పస్తుత ప్రభుత్వం నిధులను నిలిపివేసిందని స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆరోపణ
- అభివృద్ధికి ప్రతిపాదనలు చేసి వెంటనే పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

8లో




## వాసవి క్లబ్‌ల అధ్యక్షులకు ఘన సన్మానం

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో 25 వసంతాలు పూర్తి చేసుకున్న క్లబ్ అధ్యక్షులకు సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. వి 108లో కల్వకుర్తి, రాయచూర్, జడ్చర్ల అధ్యక్షులు అర్హత సాధించారు. ఆదివారం వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అధ్యక్షుడు ఇరుకుల రామకృష్ణ, కార్యదర్శి గార్లపాటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో వాసవి క్లబ్ పూర్వాధ్యక్షులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సన్మానంలో కల్వకుర్తి క్లబ్ నుండి జూలూరు రమేష్ బాబు, కల్మచర్ల రమేష్, కల్మచర్ల గోపాల్, కల్వ హరికృష్ణ, గుగ్గిల శంకర్, దాచేపల్లి మనోహర్, చిదిరి శ్రీనివాస్, బాదం రాఘవేందర్‌లను ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి మెమొంటోను బహుకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాము అందించిన సేవలకు సత్కారం లభించిందని ఆనందం వ్యక్తం చేశారు.

## హనుమాన్ దీక్షలు ఎంతో కఠినమవి


**పాపిరెడ్డి నగర్ బస్తీ వెల్ఫేర్ అధ్యక్షులు ఊట్ల చంద్ర రెడ్డి**



**కూకట్ పల్లి, మే 18 (క్రైమ్ మిర్రర్) :** పవిత్రమైన హనుమాన్ దీక్షలు ఎంతో కఠినమైనవని పాపిరెడ్డి నగర్ బస్తి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఊట్ల చంద్రారెడ్డి తెలిపారు. హనుమాన్ మండల, అర్ధ మండల, పావు మండల హనుమాన్ దీక్ష ఆచరించిన స్వాముల్లో పాపిరెడ్డి నగర్ కు చెందిన బోకూరి చంద్రారెడ్డి స్వామి, వి.వేణు స్వాములు ఆదివారం పాపిరెడ్డి నగర్ లోని శ్రీశ్రీశ్రీ వీరాంజనేయ శివాలయం నుంచి తాడు బంద్ వీరాంజనేయ స్వామి ఆలయానికి పాదయాత్ర గా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా చంద్ర రెడ్డి, ఆలయ అర్చకులు రమేష్ పంతులు హజాయ్ జెండా ఊపి పాదయాత్ర ను ప్రారంభించారు. కార్యక్రమంలో హనుమాన్ దీక్ష స్వాములు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ చిత్తారమ్మ అమ్మవారిని దర్శనం చేసుకున్న శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ నూతన కమిటీ సభ్యులు

**కూకట్ పల్లి, మే 18 (క్రైమ్ మిర్రర్) :** శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయ నూతన కమిటీ సభ్యులు దేవాదయ శాఖ పరిధిలోని శ్రీశ్రీశ్రీ చిత్తారమ్మ తల్లిని ఆదివారం దర్శించుకున్నారు. ఆలయ పండితులు శ్రీ శ్రీనివాస్ నూతన కమిటీ సభ్యులకు స్వాగతం పలికి కండువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సభ్యులు మాధవరం శ్రీనివాస్ రావు (టాకిల్), మేకల సుదర్శన్, తీగల కృష్ణారావు, చెదురువల్లి శ్రీనివాస్ రావు, చేరుకుల రాజు యాదవ్, అరిగే శ్రీనివాస్, గొండ్లలా రవీందర్ గౌడ్, ముసలి బాలరాజ్, అంకెనపల్లి రాము, తూర్పటి కృష్ణవేణి, విద్యాకల్పన, బాషుపాక నాగమణి పాల్గొన్నారు.



# గుండాల మండలంలో దారుణ హత్య

**గుండాల క్రైమ్ మిర్రర్: యాదాద్రి భువనగిరి జిల్లా:** గుండాల మండలం సుద్దాల గ్రామ సమీపంలో మహిళా దారుణ హత్య ఘటన చోటు చేసుకుంది ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు అత్తమామలపై దాడి జరిగిన ఘటనలో జనగామ జిల్లా మండలం లింగాల గణపురం గ్రామం కళ్లెం చెందిన గుజులోతు జున్నూభాయ్ బతుకుతెరువు కోసం వలస వచ్చి భార్య భర్తలు గుండాల మండలంలో నివాసం ఉంటున్నారు గుజులోతు జున్నూభాయ్ (50) దారుణంగా కొట్టారు అక్కడికక్కడే మరణించింది గుజులోతు చిన్న రాజయ్య(60) తలపై గాయాలు అయ్యి స్పృహ కోల్పోయాడు ఈ ఘటన చోటుచేసుకుంది గ్రామస్తులు పోలీసులకు సమాచారం తెలపడంతో పోలీసులు హుటాహుటిన స్థలానికి చేరుకున్నారు అప్పటికే గుజులోతు జున్నాభాయ్ మరణించగా భర్త చిన్నరాజయ్య తలపై గాయాలు అయ్యి అక్కడి నుంచి నిందితులు పారిపోయారు స్థానికులను విషయం అడగగా వాళ్ళు కుటుంబంలో కొంతకాలంగా కుటుంబ గొడవలు జరుగుతున్నాయని చెప్పారు సంఘటన స్థలంలోనే గుజులోతు జున్నాభాయ్ చనిపోయింది మృతదేహాన్ని చూసిన కుటుంబ సభ్యులు శోకసముద్రంలో మునిగిపోయారు పోలీసులు కేసు నమోదు అన్ని కోణాలలో దర్యాప్తు చేపట్టారు. నిందితుని కోసం గాలింపు చర్యలు చేపట్టారు

# ప్రజలందరికీ మెరుగైన వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యం







**హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మే 18:** జిల్లాలోని ప్రజలందరికీ ప్రభుత్వ ఆసుపత్రుల ద్వార మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ముందుకెళ్తున్నామని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. ఆదివారం కొల్చారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని నీ కలెక్టర్ ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా దవాఖానలోని పలు వార్డులు, ప్రసూతి విభాగం, వార్డుల్లో రోగులతో నేరుగా మాట్లాడి, వారికి అందుతున్న సేవలపై ఆరా తీశారు. పలువురు బాలింతలతో మాట్లాడారు. ఓపి రిజిస్టర్, సిబ్బంది హాజర పట్టికను పరిశీలించారు. ప్రతి రోజూ ఎంత మంది రోగులు వస్తున్నారని గత నెలలో మొత్తం ఎంత మంది వచ్చారని ఆరా తీశారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన సేవలు అందించేలా పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్లాలన్నారు. నియోజకవర్గంలోని ప్రజలందరూ ఆసుపత్రిలో అందిస్తున్న సేవలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చింతల్ చెరులో నర్సప్పకుంట మాయం

(మొదటి పేజీ తరువాయి)

మరియు రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యం తొ రియల్ మాఫియా రెచ్చిపోతున్నారు. ఒక చింతల్ చెరు గ్రామంలోనే సుమారు ఏడు కుంటలు కబ్జాకి గురైనట్టు స్థానికులు చెబుతున్నారు. వివరాల్లోకి వెలితే సంగారెడ్డి జిల్లా, హత్నూర మండలంలోని, చింతల్ చెరు గ్రామంలో కుంటల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. చింతల్ చెరు నుండి అందూర్ గ్రామానికి వెళ్లే రోడ్ లొ నర్సప్ప అనే కుంట ఉండేది. ఆ కుంట రియల్ ఎస్టేట్ గుప్పిట్లోకి చేరిపోయింది. దానికి స్థానిక రాజాకీయ నాయకులు, రెవెన్యూ అధికారులు, ఇరిగేషన్ అధికారులు సహకరించి నట్లు విశ్వాస నీయ సమాచారం. ఇంతా జరుగుతున్న ఇరిగేషన్ అదికారులు తూ.. తూ.. మంత్రంగా నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకున్నట్లు తెలుస్తుంది. రియల్ ఎస్టేట్ వ్యాపారులు మాత్రం అధికారులకు కొంచెం కూడ జంకడం లేదు. తమనొవ్వరు ఏమి చేస్తారనే కాబోలు అధికారుల నోటీసులకి ఇంత వరకు సమాధానం ఇవ్వడం లేదని తెలిసింది. దాంతో నర్సప్ప కుంట ఆనవాళ్ళు కూడ లేకుండా చూశారు. నర్సప్ప కుంట కట్టను మొత్తం తొలిగించి ప్లాట్లు చేసి మార్కెట్లో అమ్మకానికి పెట్టారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులు ప్రభుత్వ భూములు, పరంపోగు భూముల, లావణ్య పట్టాలే టార్గెట్ చేసి దానికి స్థానిక రాజకీయ నాయకులను, ప్రభుత్వ అధికారులను పావులుగా వాడుకొని రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తూ సొమ్ములు సంపాదిస్తున్నారు. దీనికి రాజాకీయ నాయకులు తాన అంటే అధికారులు తందాన అంటున్నట్టు తెలుస్తుంది.

ఇరిగేషన్ ఎఈఈ వందన వివరణ:

చింతల్ చెరు లొ నర్సప్పకుంట మాయమైన వ్యవహారం పై క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఇరిగేషన్ ఏఈఈ వందనని వివరణ కోరగా ఆమె స్పందించారు. నర్సప్ప కుంట విషయంలొ ఇది వరకే నోటీసులు ఇచ్చామని తెలిపారు. కాని రియల్ ఎస్టేట్ వ్యాపారుల నుండి ఇంత వరకు ఎలాంటి సమాచారం రాలేదని తెలిపారు. ఈ నర్సప్ప కుంట వ్యవహారం ఇరిగేషన్ డిఈ కి కూడ పూర్తి అవగాహన ఉందని వందన తెలిపారు. కాగ ఇక్కడ అదికారులు నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకున్నట్లు మనకు స్పష్టంగా అర్థం అవుతున్నది. చర్యలకు మాత్రం వెనుకడుగు వేస్తున్నారు.



# వాటర్ ఫిల్టర్ ను ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

**అఖిలపక్ష నాయకులతో మండల అభివృద్ధి కోసం సమావేశం** **మోటకొండూరు మండలాన్ని అన్ని రంగాల్లోలు అభివృద్ధి చేస్తా**

**మోటకొండూర్ క్రైమ్ మిర్రర్: యాదాద్రి భువనగిరి జిల్లా:** మోటకొండూరు మండల కేంద్రంలో బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో మూటకొండూరు గ్రామపంచాయతీకి వాటర్ ఫిల్టర్ ను విరాళంగా ఇచ్చి ఆదివారం రోజున ప్రభుత్వ విప్ ఆలేరు నియోజకవర్గ శాసనసభ్యులు బీర్లఐలయ్య అఖిలపక్ష పార్టీల నాయకులు కలిసి ప్రారంభించారు. అనంతరం మండలంలోని రైతు వేదికలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కరుని రఘునాథ రాజ్ సభ అధ్యక్షతన అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అఖిలపక్ష నాయకులు పరువురు మాట్లాడుతూ మండలం ఏర్పడి గత ఎనిమిది సంవత్సరాలు కావస్తున్న సందర్భంగా మండల సమగ్ర అభివృద్ధి కొరకు మండలంలో ఉన్నటువంటి సమస్యల పైన మండల అభివృద్ధిలో భాగంగా అన్ని శాఖలకు సంబంధించిన నూతన పక్క భవనాలను నిర్మించుకొనుటకై అఖిలపక్ష పార్టీల నాయకులు కాంగ్రెస్ టిఆర్ఎస్ సిపిఐ సిపిఎం బిజెపి తెలుగుదేశం'బీఎస్పీ నాయకులు పాల్గొని మండల అభివృద్ధి కొరకు పలు రకాల సూచనలు సలహాలు స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బిర్లా ఐలయ్య మాట్లాడుతూ మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధిని చేసేందుకు కృషి చేస్తానని దీనికి అఖిలపక్ష నాయకులు సహకరించాలని కోరారు అనంతరం వారు సూచించిన సలహాలు సూచనలు పరిగనిలోకి తీసుకుంటూ సంబంధించిన అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో మదర్ డైరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి, రాష్ట్ర నాయకులు ఎల్లెంల సంజీవరెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కరుని రఘునాథ



రాజ్, జిల్లా నాయకులు కొంత మోహన్ రెడ్డి, సుబ్రహ్మణ్యం,భూమండ్ల శ్రీనివాస్, బుగ్గ కొమురయ్య, రామకృష్ణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఇల్లందుల మల్లేష్ , తండ రంగయ్య, బాలయ్య, సిపిఐ నాయకులు బొల గాని సత్యనారాయణ,గాదెగాని మాణిక్యం,సిపిఎం నాయకులు బొలగాని జయరాములు, బిజెపి నాయకులు శ్రీధర్ రెడ్డి, తిరుమల్ రెడ్డి రవీందర్, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బొట్ల యాదయ్య,తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు అనంతుల నరసింహారెడ్డి, గడ్డం అంజయ్య, మహిళా అధ్యక్షురాలు బోయిని ఝాన్సీ, పచ్చిమట్ల మాధవి, బొట్ల కవిత తదితరులు పాల్గొన్నారు

# లింగమయ్య గుట్టలో సబితా ఇంద్రారెడ్డి ప్రత్యేక పూజలు

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నాదర్గుల్ ఉన్న లింగమయ్య గుట్టలో కొలువైన లింగమయ్య స్వామికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించిన మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భక్తుల విశ్వాసానికి ప్రతీకగా ఉన్న లింగమయ్య గుట్టలో పరమేశ్వరుడు కొలువై ఉన్నాడని చెప్పారు. ఆలయ ప్రాంగణ అభివృద్ధిపై ఆమె ప్రత్యేకంగా ఆసక్తి చూపారు. భక్తుల సౌకర్యార్థం ఆలయానికి మరింత మౌలిక వసతులు కల్పించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం ఆమె స్థానికులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# కన్నుల పండుగగా శ్రీశ్రీశ్రీ లింగస్వామి కళ్యాణ మహోత్సవం

**పాల్గొన్న బిజెపి అగ్ర నేతలు**



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నాదర్గుల్ గ్రామంలోని ప్రసిద్ధిగాంచిన లింగమయ్య స్వామి ఆలయంలో శ్రీశ్రీశ్రీ లింగస్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, కామారెడ్డి శాసనసభ్యులు కాటిపల్లి వెంకటరమణ రెడ్డి, ఆర్మూర్ శాసనసభ్యులు పైడి రాకేష్ రెడ్డి, శాసనమండలి సభ్యులు ఏవీఎన్ రెడ్డి, అంజి రెడ్డి, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కేంద్ర మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి సతీమణి గంగాపురం కావ్య కిషన్ రెడ్డి, రంగారెడ్డి రూరల్ జిల్లా బిజెపి అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్, రంగారెడ్డి అర్బన్ జిల్లా బిజెపి అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, హాజరై బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జ్ అందెల శ్రీరాములు తో కలిసి లింగస్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులందరూ కలిసి హాజరైన ప్రముఖులందరికీ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, కార్పొరేషన్ అధ్యక్షులు, మాజీ ప్రజాప్రతినిధులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# దళితులు సేద్యం చేసుకుంటున్న భూములకు పట్టా సర్టిఫికెట్లు ఇవ్వాలి

**తెలంగాణ వ్యవసాయ కార్మిక జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా**

**భువనగిరి, మే 18(క్రైమ్ మిర్రర్):** హన్మాపురం గ్రామంలోని సర్వేనెంబర్ 87లని 15 ఎకరాల 12 గుంటల ప్రభుత్వ భూమిని సేద్యం చేసుకుంటున్న దళిత కుటుంబాలకు వెంటనే పట్టాదారు పాసుబుక్కులు ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో భువనగిరి మండల పరిధిలోని హన్మామాపురం గ్రామంలోని సర్వేనెంబర్ 87లో సేద్యం చేసుకుంటున్న ప్రభుత్వ భూములను పరిశీలన చేయడం జరిగింది. ఈ సందర్భంగా నర్సింహ మాట్లాడుతూ గత 70, 80 సంవత్సరాలుగా దళితులు ప్రభుత్వ భూమిని సేద్యం చేసుకొని బతుకు తున్నారని అన్నారు. నాటినుండి అనేకమార్లు ప్రభుత్వానికి పట్టా సర్టిఫికెట్ల కోసం దరఖాస్తులు పెట్టుకొని ఆఫీసులో చుట్టూ తిరుగుతున్నారని కానీ నేటికీ పట్టా సర్టిఫికెట్లు ఇవ్వలేదని ఇప్పటికైనా వెంటనే పట్టాదారు పాసుబుక్కులు ఇవ్వాలని నర్సింహ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జియంపిఎస్ జిల్లా అధ్యక్షులు దయ్యాల నర్సింహ్మా, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల ప్రధాన కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, సాగు దారులు మూడుగుల రాజు, మూడుగుల బాల్ నర్సింహ, బండారి ఉప్పలయ్య, సింగారం బిక్షపతి, మూడుగుల ఉప్పలయ్య, సింగారం జహంగీర్, మూడుగుల పరమేష్, బండారి ప్రభాకర్, మూడుగుల మహేష్, మూడడుగుల లింగం పాల్గొన్నారు.

# మెరుగైన నీటి సరఫరా చేయిస్తాం

**మాజీ కౌన్సిలర్ పంగరెక్క స్వామి**

**భువనగిరి,మే 18(క్రైమ్ మిర్రర్):** మిషన్ భగీరథ తో ప్రతి ఇంటికి తాగునీరు అందించాలని ఉద్దేశ్యంతో గత ముఖ్యమంత్రి కేసిఆర్ ఆశయాన్ని నీరు గర్భాలని సంకల్పం తో స్లామ్ ఏరియాలో గతంలో మంజూరైన పైపు లైన్ నిర్మాణాన్ని పూర్తి చేయక నిర్లక్ష్యం చేస్తు పేద ప్రజలకు నీటి సరఫరా చేయలేక పోయింది. ఈ ప్రభుత్వం అని తాజా మాజీ కౌన్సిలర్ పంగ రెక్క స్వామి వాపోయారు. స్థానిక ఎనిమిదవ వార్డులో అప్పట్లో మంజూరైన పైప్ లైన్ పనులు సమీక్షిస్తు మాట్లాడుతూ స్లామ్ ప్రాంతంలో ఎక్కువగా దళిత బడుగు బలహీన వర్గాల వారు నివసించే ప్రాంతంలో మెరుగైన నీటి సరపరా కోసం ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. ఏది ఏమైనా 8 వ వార్డు ప్రజల కోసం మౌలిక సదుపాయాలు కల్పించడం నా బాధ్యత గా భావిస్తూ నీటి సరఫరా చేయిస్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో సబితా,గోపాల్, పాషా, పర్శరాములు, గిరి, త్రిమూర్తి శంకర్, శ్యామల, శ్రీనివాసరెడ్డి,కూర శివ, వార్డు ప్రజలు పాల్గొన్నారు.



# యువత విచక్షణతోనే ప్రగతి



**క్రైమ్ మిర్రర్, మహాదేవ్ పూర్:** యువత చెడు అలవాట్లకు దూరంగా ఉంటేనే భవిత ఉన్నతంగా ఉంటుందని,తద్వారా ప్రగతి ఉన్నతి సాధ్యం అని పౌరసరఫరాల శాఖ ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తాశిల్దార్, పొగాకు నియంత్రణ అంతర్జాతీయ అవార్డు గ్రహీత మాచన రఘునందన్ స్పష్టం చేశారు.ఆదివారం నాడు ఆయన మక్తల్ లో మాట్లాడుతూ.. యువత 18 ఏళ్లకే ఓటు వేయాలి అని కాస్తో..కూస్తో.. ఆలోచించి వేస్తున్నట్టే..జీవితం లో దురలవాట్లు ఎటు దారి తీస్తాయో అని కూడా ఆలోచించాల్సిన అవసరం ఎంతైనా ఉందని రఘునందన్ సూచించారు విద్యార్థి దశలో తెలిసో,తెలియకో పొగాకు ఉత్పత్తుల కు, దురలవాట్లకు ఆకర్షితులై ఆ తర్వాత జీవితాంతం సిగరెట్, బీడి గుట్కా ల వ్యసనానికి బానిసలు అవుతున్నారని రఘునందన్ అవేదన వ్యక్తం చేశారు. స్నేహితుల సాయంతో.. వారి సలహా తో జీవితంలో బాగు పడేలా..గొప్ప గొప్ప ఆలోచన కు బీజం పడాలే తప్ప..వ్యసనాలకు బానిసలు అయ్యేలా దోస్త్ లు తమ స్నేహితుల ను రెచ్చగొట్టవద్దని రఘునందన్ హితవు చెప్పారు.ఉన్నత లక్ష్యం నిర్దేశించుకుని "మా స్నేహితుడు మంచి స్థితి లో ఉన్నాడు"అని గర్వపడేలా జీవితాలను తీర్చి దిద్దుకోవాలి అని రఘునందన్ యువత కు దిశ నిర్దేశం చేశారు.రఘునందన్ సమాజ హిత కృషి అసాధారణ మైనదని అటు ఉద్యోగం చేస్తూ..ఇటు సమాజ హితం కోసం పాటు పాడటం అభినందనీయం అని మక్తల్‌కు చెందిన రాకేష్ అన్నారు. రఘునందన్ సేవలకు ప్రపంచ వ్యాప్త గుర్తింపు రావాలని కోరుతూ.. మక్తల్ ఆంజనేయ స్వామి ఆలయంలో పూజలు చేసాక శాలువ తో సత్కరించారు.

# ప్రశాంతంగా ముగిసిన రేషన్ డీలర్ల నియామక పరీక్ష

**31 మంది గైర్హాజరు.. పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన సబ్ కలెక్టర్**



**మిర్యాలగూడ, క్రైమ్ మిర్రర్ మే 18:** మిర్యాలగూడ రెవిన్యూ డివిజన్ పరిధిలో ఖాళీగా ఉన్న 30 చౌకధర దుకాణాల డీలర్ల నియామకానికి సంబంధించి ఆదివారం పరీక్ష నిర్వహించారు. ఈ పరీక్ష మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ కె.ఎన్.ఎం. డిగ్రీ కళాశాలలో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1:30 గంటల వరకు ప్రశాంత వాతావరణంలో సాగింది.ఈ పరీక్షకు మొత్తం 336 మంది అభ్యర్థులు హాజరుకావలసి ఉండగా, 305 మంది మాత్రమే హాజరయ్యారు. 31 మంది గైర్హాజరయ్యారని అధికారులు తెలిపారు. పరీక్ష ప్రారంభానికి అరగంట, పది నిమిషాల ముందే అభ్యర్థులు పరీక్షా కేంద్రానికి చేరుకుని తనిఖీ అనంతరం పరీక్షా గదుల్లోకి ప్రవేశించారు.అభ్యర్థుల అవసరాల కోసం పరీక్ష కేంద్రంలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రథమ చికిత్స కేంద్రం ఏర్పాటయ్యింది. మొబైల్ ఫోన్‌లను భద్రపరిచేందుకు ప్రత్యేక కౌంటర్‌ను ఏర్పాటు చేశారు. అభ్యర్థులు తెలుగు, ఉర్దూ భాషలలో పరీక్ష రాసే అవకాశం వినియోగించుకున్నారు.పరీక్ష నిర్వహణను మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం. నారాయణ్ అమిత్ పర్యవేక్షించారు. ఆయనతో పాటు డిఏఓ శ్రీనివాస్ శర్మ, మిర్యాలగూడ తహసిల్దార్ సంతోష్ కిరణ్, మాడుగులపల్లి తహసిల్దార్ సురేష్, డిప్యూటీ తహసిల్దార్లు రజినీకాంత్, ఎం.డి. జావేద్, సీనియర్ అసిస్టెంట్ ఎం.డి. మతిన్, ఆర్‌ఐలు టి. రామకృష్ణ, సత్యనారాయణ, వన్ టౌన్ ఏఎస్ఐ భిక్షం తదితర అధికారులు పాల్గొన్నారు.

## వాట్సాప్ విజ్ఞప్తికి స్పందన-శ్రీనివాస్ కుమార్తెలకు భవిష్యత్ భద్రత



**గండిపేట్ : (క్రైమ్ మిర్రర్):** రాజేంద్రనగర్ సర్కిల్ మైలర్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలో ఈనెల 8వ తేదీన మృతి చెందిన చిప్ప శ్రీనివాస్ (ఆటో శ్రీను) గారికి ఆర్థికంగా సహాయం చేయాలనే అభ్యర్థనకు వాట్సాప్ గ్రూప్ ద్వారా అనేకమంది పెద్ద మనసుతో స్పందించారు. స్థానిక పెద్దలు అభ్యర్ధన మెరకు గ్రూప్ సభ్యులు రూ.300 నుండి రూ.15,000 వరకూ విరాళాలు అందించారు. మొత్తంగా రూ.2 లక్షలు సమకూరిన ఈ విరాళాన్ని, స్థానిక పెద్దలు శ్రీనివాస్ ఇద్దరు కుమార్తెల పేర్లపై శ్రీ మార్కండేయ పద్మశాలి పొదుపు సంఘంలో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేశారు. దానిని ఆదివారం కుటుంబ సభ్యులకు ఫీక్స్ డ్ డిపాజిట్ బడ్లను సంఘం ప్రతినిధులు అందచేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ కుటుంబ సభ్యులు మాట్లాడుతూ... మా కుటుంబాన్ని ఆదుకోవాలనే మంచి మనసు చూపిన ప్రతి ఒక్కరికి మా హృదయపూర్వక ధన్యవాదాలు. ఈ డిపాజిట్ మా పిల్లల భవిష్యత్తుకు కొంత ఆదారంగా ఉంటుంది. అని తెలిపారు. వారు సంఘానికి, విరాళదారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## శ్రీనివాస స్వామిజీని, గోపి రజకను పెండ్లికి ఆహ్వానించిన యామంకి యుగేంధర్

**వికారాబాద్, మే 18(క్రైమ్ మిర్రర్):** వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం ఎక్మాయిలో ఉన్న శ్రీశ్రీశ్రీ బాలప్ప స్వామిజీ ఆశ్రమానికి చేరుకొని ఆశ్రమ పీఠాధిపతి పరమపూజ్య శ్రీ డాక్టర్ శ్రీనివాస స్వామిజీ కి, రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక కి వివాహ మహోత్సవ పెండ్లి పత్రికను ఆదివారం ఇచ్చి ప్రథమ పుత్రుడి ఈనెల 30న జనగామలో జరిగే పెండ్లికి ఆహ్వానిస్తూ శాలువాతో సన్మానించిన తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి కళామండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యామంకి యుగేంధర్.








## మంచినీటి శుద్ధీకరణ కేంద్రాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య



**మూటకొండూరు, మే 18(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా మూటకొండూరు మండల కేంద్రంలో మంచినీటి శుద్ధీకరణ కేంద్రాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య కు మూటకొండూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అఖిల పక్షం నాయకులు,ప్రజలు పెద్ద ఎత్తున్న స్వాగతం పలికారు..

## వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి



**రాజపేట,మే 18(క్రైమ్ మిర్రర్):** సింగారం మాజీ ఎంపీటీసీ పారుపల్లి లక్ష్మారెడ్డి సోదరుడి వివాహా వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ శాసనసభ్యురాలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో రాజాపేట మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్, చింతలపూరి వెంకటరామిరెడ్డి, మాజీ జెడ్పిటిసి చామకూర గోపాల్ గౌడ్, రామిండ్ల నరేందర్, చెరుకు కనకయ్య, రెడ్డబోయిన రాజు, కర్ల కరుణాకర్ రెడ్డి, బొంగోని ఉప్పలయ్య, చింతల ఉప్పలయ్య, బోనాల వెంకటేష్, ఆకుల శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు..



## విద్యుత్ షాక్‌తో రెండు ఎద్దుల మృతి

**నూతనకల్ (క్రైమ్ మిర్రర్):** విద్యుత్ షాక్‌తో రెండు ఎద్దులు మృత్యువాత పడిన సంఘటన మండల పరిధిలోని ఎడవల్లి గ్రామంలో ఆదివారం చోటు చేసుకుంది. స్థానికులు బాధిత రైతులు తెలిపిన వివరాల ప్రకారం ఎడవెల్లి గ్రామ పరిదిలోని ఏనేకుంటలో మేతకు వెళ్లిన మున్న గంగమల్లు,బయ్యు గంగ య్యల చెరొక ఎద్దులు పోట్లాడుకొని విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్‌ను తగలడంతో విద్యుత్ షాక్ కు గురై 2 ఎద్దులు అక్కడికక్కడే మృతి చెందాయి.వీటి విలువ లక్ష 50 వేల వరకు ఉంటుందని ప్రభుత్వం నష్టపరిహారం అందించి ఆదుకోవాలని బాధిత రైతులు తెలిపారు.

## చిలువేరు వారి వివాహ వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి

**సంస్థాన్ నారాయణపూర్, మే 18(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రానికి చెందిన చిలువేరు మల్లేష్- సునీత దంపతుల కుమారుడు వంశీకృష్ణ- పూజ దంపతుల వివాహం రాఘవేంద్ర ఫంక్షన్ లో వారి వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ, రహీమ్ షరీఫ్, ఆంధ్రజ్యోతి రిపోర్టర్ పందుల నరసింహ, చిలువేరు అంజయ్య, చిలువేరు నరసింహ, ఉప్పల రవి, ఉప్పల నాగరాజు, మహ్మదాబాద్ గ్రామ శాఖ అధ్యక్షులు నల్లబోతు సురేష్, మారగోని శంకర్ గౌడ్, శికిల మెట్ల శివ, బద్దుల యాదగిరి, గిరిజన సంస్కృతి రిపోర్టర్ జలంధర్, బానోతు కిరణ్, దుర్గం లింగస్వామి తదితరులు పాల్గొన్నారు



# నవయువ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ర్యాలీ






**గండిపేట్(క్రైం మిర్రర్):** పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులపై భారత సైన్యం విజయవంతంగా నిర్వహించిన 'ఆపరేషన్ సిందూర్'ను పురస్కరించుకుని, రాజేంద్రనగర్ సర్కిల్‌లోని నవ యువ యూత్ క్లబ్, మైలర్ దేవ్ పల్లి డివిజన్ సేవా భారతి కిషోరి వికాస్ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం దేశభక్తి ర్యాలీ ఘనంగా నిర్వహించారు. ఈ ర్యాలీ పద్మశాలిపురంలోని స్వామి వివేకానంద విగ్రహం వద్ద ప్రారంభమై గణేష్‌నగర్ బొడ్రాయి, భావన ఋషి కాలనీ, ఆదర్శ కాలనీ, టీ.ఎన్.జి.ఓ.ఎస్ కాలనీ, మధుబన్ కాలనీ మార్గంలో తిరిగి స్వామి వివేకానంద విగ్రహం వద్ద ముగిసింది. 'భారత్ మాతాకీ జై', 'ఉగ్రవాదం నశించాలి' అనే నినాదాలతో విద్యార్థులు, యువకులు, యువతులు ఉత్సాహంగా పాల్గొని దేశభక్తిని చాటారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు ఏర్వ కుమారస్వామి మాట్లాడుతూ...క్లబ్ అధ్యక్షులు ఏర్వ కుమారస్వామి మాట్లాడుతూ భారత సైన్యం పాక్ ప్రేరేపిత ఉగ్రవాదంపై విజయవంతంగా 'ఆపరేషన్ సిందూర్' చేపట్టింది. ఈ విజయాన్ని ప్రతి భారతీయుడు గర్వంగా భావించాలి. దేశం కోసం ప్రాణాలర్పించిన జవాన్ల త్యాగాన్ని మనం గుర్తుంచుకోవాలి. ఈ ర్యాలీ ద్వారా యువతలో దేశభక్తిని పెంపొందించడం, ఉగ్రవాదం వ్యతిరేకంగా అవగాహన కల్పించడం మా ముఖ్య ఉద్దేశ్యం. స్వామి వివేకానంద చూపించిన దేశసేవా మార్గాన్ని అనుసరించుతూ, ప్రతి యువకుడు దేశ భవిష్యత్తుకు ఓ దీపస్తంభంలా నిలవాలి అన్నారు. ఈ సందర్భంగా సేవా భారతి కిషోరి వికాస్ సమన్వయ కార్త ఐ. లక్ష్మి మాట్లాడుతూ దేశాన్ని ప్రేమించడం కేవలం మాటల్లో కాదు, కృషిలో ఉండాలి. చిన్న వయస్సులోనే పిల్లల్లో దేశభక్తిని విత్తనం వేసే ప్రయత్నమే కిషోరి వికాస్ లక్ష్యం. ఈ ర్యాలీ ద్వారా బాలికలు, యువతులు స్వచ్ఛందంగా పాల్గొని దేశభక్తిని చాటడం గర్వకారణం. మన దేశ భద్రత కోసం పోరాడుతున్న సైనికుల త్యాగం గుర్తు చేసుకుంటూ, భవిష్యత్తులో బాధ్యతాయుతంగా దేశానికి సేవ చేసే పౌరులుగా ఎదగాలని యువతను ప్రేరేపించడమే మా అభిప్రాయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ఉపాధ్యక్షులు రమేష్ రెడ్డి, సాంస్కృతిక కార్యదర్శి గోంత్యాల శ్రీనివాస్, కిషోరి వికాస్ కార్యకర్తలు ఆడికే శ్రావణి, ఎస్ లక్ష్మి, స్వప్న, ఝాన్సీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజలు తమ ఆరోగ్యాలపై జాగ్రత్తలు వహించాలి





**గండిపేట్(క్రైం మిర్రర్):** ప్రజలు తమ ఆరోగ్యాలపై జాగ్రత్తులు వహిస్తు ప్రతి ఆరు నెలలకు ఒకసారి వైద్య పరీక్షలు చేయించుకోవాలని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్.వెంకటేష్ కురుమ అన్నారు. బాబుల్‌రెడ్డినగర్‌లో ఆదివారం ఉదయం కీర్తిశేషులు స్వర్గీయ డాక్టర్ పోతన్న జ్ఞాపకార్థం శ్రీ చంద్ర ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిభిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్.వెంకటేష్ పాల్గొని ఉచిత వైద్య శిభిరాన్ని పారంభించారు. ఆయన మాట్లాడుతూ శ్రీ చంద్ర ఆసుపత్రి డాక్టర్ భరత్‌వర్ధన్‌రెడ్డి పేదలను దృష్టిలో ఉంచుకోని వారికి డాక్టర్ పోతన పేరుమీద ఉచిత వైద్య శిభిరాలను ఏర్పాటు చేయడం హర్షనీయమని అన్నారు. ఉచితంగా బీపీ, షుగర్, ఈసీజీ తదితర టెస్టులు చేసి అవసరం ఉన్న వారికి మందులను పంపిణీ చేయడం జరిగిందన్నారు. వైద్య శిభిరాన్ని నిర్వహించిన వైద్యులు వచ్చిన రోగులను, ముసలి వారిని భుజం తట్టి ఆప్యాయంగా పలకరించి వరికి కావాల్సిన మందులను ఇవ్వడంతో రోగులంతా సంతోషం వ్యక్తం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పోతన్న కుటుంబ సభ్యులతో పాటు సోమ శ్రీనివాస్‌గుప్తా, డాక్టర్ సరితరెడ్డి, డాక్టర్ సుస్మితరెడ్డి, డాక్టర్ షోయబ్, డాక్టర్ సౌమ్యశ్రీ, ఉప్పల్ శ్రీను, వెంకటరమణగుప్తా, అశోక్‌కుమార్, సంతోష్ గౌడ్, విజయ్, బొంబాయి రవి, గోపాల్‌నాయక్, రాము, కురుమప్ప, మధుసూధన్‌రెడ్డి, డాక్టర్ కృష్ణ, డాక్టర్ కుమార్, డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ మురళీ, డాక్టర్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.





# ఉడ్డంగడ్డలో అగ్ని ప్రమాదం

**గండిపేట్(క్రైం మిర్రర్):** విద్యుత్ షాట్ సర్క్యూట్ కారణంగా ఓ ఇంట్లో మంటలు చెలరేగాయి. మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ ఉడ్డంగడ్డ మొగల్స్ కాలనీలో మూడు అంతస్తుల భవనం ఉంది. ఉదయం సుమారు 7.18 గంటల సమయంలో విద్యుత్ షాట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగాయి. ఫైర్ కంట్రోల్ రూమ్‌కు సమాచారం అందించడంతో చంద్రాయణగుట్ట ఫైర్ స్టేషన్ సిబ్బంది వాటర్ టెండర్‌తో ఘటన స్థలానికి చేరుకోని నీటితో మంటలను ఆర్పేశారు. 90 నిమిషాల్లో మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. ఈ భవనంలో ఉన్న 50 మందిని సురక్షితంగా అగ్నిమాపక సిబ్బంది కాపాడారు. అగ్ని ప్రమాదంలో ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదు.

# పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**నూతనకల్ (క్రైమ్ మిర్రర్):** మండల కేంద్రంలోని నాగార్జున ఉన్నత పాఠశాలలో 1999 2000 సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం మండల కేంద్రంలో జరిగింది. ఈ సందర్భంగా తమ ఉజ్వల భవిష్యత్తుకు బంగారు పునాదులు వేసిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. అలనాటి జ్ఞాపకాలను నెమరు వేసుకొని పాఠశాల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని విద్యార్థులు చెప్పారు పాఠశాల కరస్పాండెంట్ మారగాని వెంకట్ గౌడ్, పూర్వ కరస్పాండెంట్ బొక్క వీరారెడ్డి నాటి ఉపాధ్యాయులు మండలి సోమిరెడ్డి మంజుష ఆర్ లింగయ్య ఉపేందర్ విజయనిర్మల విద్యార్థులు చంద్రశేఖర్ రెడ్డి భవాని కార్తిక శోభ సంధ్య కృష్ణ అనంతల శ్రీనివాస్ బద్దం ప్రశాంత్ రెడ్డి చూడు విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# సినీ గేయ రచయిత మౌన శ్రీ మల్లిక్‌ని కలిసిన టీఆర్ఆర్ఎస్ రాష్ట్ర నాయకులు

**వికారాబాద్, మే 18(క్రైమ్ మిర్రర్):** తన కలం నుంచి జాలువారిన ఎన్నో మధురమైన పాటలు సినీ ఇండస్ట్రీకి అందించి తెలుగు రాష్ట్రాల సినీ ప్రేక్షకులకు సుపరిచితులు సినీ గేయ రచయిత మౌన శ్రీ మల్లిక్ ని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించిన తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక, కళామండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యామంకి యుగేంధర్. మౌన శ్రీ మల్లిక్ రచించిన గరళమ్ పుస్తకాన్ని తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర నాయకులకు అందజేయడం జరిగింది. కళామండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యామంకి యుగేంధర్ ద్వితీయ పుత్రుడి వివాహ మహోత్సవ పెండ్లి పత్రికను సినీ గేయ రచయిత మౌన శ్రీ మల్లిక్ కి అందజేసి ఆహ్వానించడం జరిగింది.



# చార్మినార్ గుల్జార్ హౌస్ అగ్నిప్రమాదం: ఉప్పర్ పల్లి గౌతమ్ నగర్‌కు చెందిన 10 మంది దుర్మరణం

## అగ్నికీలల్లో ఆ కుటుంబం మొత్తం అస్తమయం – గౌతమ్ నగర్‌లో కన్నీరే మిగిలింది
## ఒకే కాలనీ, ఒకే ఇంటి నుంచి పదిమంది మృతి – నగరాన్ని కలచివేసిన అగ్ని ప్రమాదం





**గండిపేట్ :( క్రైమ్ మిర్రర్) :** చార్మినార్ ప్రాంతంలోని గుల్జార్ హౌస్ వద్ద శనివారం చోటుచేసుకున్న ఘోర అగ్నిప్రమాదంలో 17 మంది మృత్యువాత పడ్డారు. ఈ ఘటనలో మృతులలో పదిమంది రాజేంద్రనగర్ నియోజకవర్గం రాజేంద్రనగర్ డివిజన్, ఉప్పర్‌పల్లి గౌతమ్ నగర్ కాలనీలో నివసిస్తున్నవారిగా గుర్తించారు. మృతులలో ఒకే కుటుంబానికి చెందిన ప్రహ్లాద్ రాయ్ మోదీ, మున్ని మోదీ, వర్షా మోదీ, పంకజ్ మోదీ, అనియ మోదీ, ఇద్ర మోదీ, ఇరాజ్ మోదీ, అభిషేక్ మోదీ, రాజేంద్ర మోదీ, సుమిత్ర మోదీలు ఉన్నారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాలను ఉస్మానియా ఆసుపత్రి నుండి గౌతమ్ నగర్‌కు తరలించారు. అనంతరం పురానాపూల్ స్మశాన వాటికలో అంత్యక్రియలు జరగనున్నాయి. మృతుల నివాస ప్రాంతమైన పిల్లర్ నంబర్ 179, గౌతమ్ నగర్, ఇస్కోల్ కిడ్స్ స్కూల్ ఎదురుగా భాదిత కుటుంబ సభ్యులను మంత్రి శ్రీధర్ బాబు, మరియు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్,రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి పరామర్శించారు. ఘటన స్థలానికి చేరుకున్న రాజేంద్రనగర్ డీసీపీ చింతమనేని శ్రీనివాస్ ఆధ్వర్యంలో మృతుల ఇంటి వద్ద భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. స్థానిక శాసనసభ్యులు ప్రకాష్ గౌడ్ ఘటనా స్థలానికి చేరుకొని మృతుల కుటుంబాలకు పరమర్శించారు.

# మైనార్టీ గ్రామీణ వైద్యుల మహాసభను జయప్రదం చేయండి

**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** తెలంగాణ మైనార్టీ గ్రామీణ వైద్యుల మహాసభ ఈనెల 22వ తేదీన ఖమ్మం నగరంలోని టి టి డి సి హవేలీ రెస్టారెంట్ ఎదురుగా వైరా రోడ్ నందుగల హాల్లో జరగనుందని ఈ సభను విజయవంతం చేయాలని సంఘ జిల్లా గౌరవ అధ్యక్షుడు హసన్ జిల్లా అధ్యక్షుడు షేక్ హసన్ వ్యవస్థాపకులు షేక్ నజీరుద్దీన్ జిల్లా జనరల్ సెక్రెటరీ షేక్ జానీ మియా పిలుపునిచ్చారు. ఆదివారం సంఘ కార్యాలయంలో సంఘం 11వ మహాసభ పై నిర్వహించిన సన్నాహక సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. ఈ సభకు డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తో పాటు రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తుమ్మల నాగేశ్వరరావు సంఘ రాష్ట్ర నాయకులు హాజరుకానున్నారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు ఆశ, చాంద్ పాషా మహమ్మద్ ఖాసిం అమీర్ శ్రీరామ్ గిరి జానీ అఫ్జల్ ఇషాక్ మన్సూర్ అలీ మదర్ సాహెబ్ నజీర్ హుస్సేన్ మియా నాగుల్ మీరా సుల్తాన్ బాబా ఇమామ్ మౌలానా ఖాన్ రహీం హమీద్ అలీ తదితరులు పాల్గొన్నారు.



# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు విద్య వైద్యం అందించాలి

**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** నేలకొండపల్లి సిపిఎం కార్యాలయంలో ఏటుకూరి రామారావు అధ్యక్షతన జరిగిన సభలో, మెగా వైద్య శిబిరం ప్రారంభించిన ప్రముఖ న్యాయవాది కొల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రజలందరికీ వైద్య సేవలు ఉచితంగా అందకపోవడం వలన,ఎన్ జి ఆర్ ఫౌండేషన్ లాంటి సంస్థలు ప్రజలకు వైద్య సేవలు అందించటం అభినంద నీయమని, ప్రజా సేవలో ఫౌండేషన్ నిర్వాహకులు మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని ఆకాక్షించారు. ఈ వైద్య శిబిరంలో ఐలమ్మ ట్రస్ట్ చైర్మన్ బుగ్గవీటి సరళ మాట్లాడుతూ మహిళలు, పిల్లలు ఆరోగ్యంగా ఉండాలంటే ఇలాంటి వైద్య సేవలు నిరంతరం అందించే పని చేయాలని అన్నారు. ఈ వైద్య శిబిరంలో వైద్య సేవలు అందించిన వైద్యులు డాక్టర్ ఏటుకూరి రామారావు ఎంబీబీఎస్, డాక్టర్ లింగ సాయి భార్గవ్ ఎండి డిఎం కార్డియాలజీ, డాక్టర్ వినోద బాబు ఎండి డిఎం నెఫ్రాలజీ,డాక్టర్ అభిషేక్ దొంతుల ఎమ్మెస్ ఎం సి హెచ్ న్యూరో సర్జరీ, డా.వినూష ఎండి డిఎం న్యూరాలజీ, డాక్టర్ బుగ్గవీటి గౌతం ఎంబిబిఎస్ ఎమ్మెస్ ఆర్థోపెడిక్, డాక్టర్ పి చంద్రశేఖర్ ఎంబీబీఎస్ ఎంఎస్, డాక్టర్ గుడిపూడి రాజేష్ ఈఎన్టీ, డాక్టర్ కొల్లి అనుదీప్ ఎండి, డాక్టర్ కురెల్లి పవన్ కళ్యాణ్ ఎంబీబీఎస్ వైద్య సేవలు అందించారు. విజయవంతమైన మెగా వైద్య శిబిరం, 322 మందికి వైద్య సేవలు . ఈరోజు నేలకొండపల్లి లోని సిపిఎం కార్యాలయంలో నూతక్కి గంగాధర్ రావు ఫౌండేషన్ నిర్వహించిన మెగా వైద్య శిబిరంలో జనరల్ వైద్య సేవలు 92, గుండె సంబంధిత వైద్య సేవలు 48 చెవి ముక్కు గొంతు వైద్య సేవలు 28 ఎముకలు కీళ్ల వైద్య సేవలు 47 న్యూరాలజీ వైద్య సేవలు 31 కిడ్నీ 17 జనరల్ సర్జరీ విభాగము 12 కంటి వైద్య సేవలు 47 మొత్తం 322 మందికి వైద్య సేవలు అందించారు ఈ కార్యక్రమంలో ఎన్.జి.ఆర్ ఫౌండేషన్ జనరల్ సెక్రటరీ కె.వి రామిరెడ్డి, అకౌంటెంటు జి. నాగేశ్వరరావు కట్టెకోల వెంకటేశ్వర్లు తోట వెంకట్రావు, లక్ష్మీనరసయ్య, నారాయణరావు, మందడపు రమ నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదంపై పూర్తిస్థాయిలో విచారణ జరుపుతాం

**అగ్ని ప్రమాదంలో చిన్నారులు సైతం చనిపోవడం చాలా బాధాకరం**

**రాబోయే రోజుల్లో ఇలాంటి ఘటన పునరావృతం కాకుండా చూస్తాం**

**ఉప్పర్ పల్లి లో మృతదేహాలకు నివాళులర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చినమంత్రి శ్రీధర్ బాబు**



రాజేంద్రనగర్: అగ్ని ప్రమాదంపై పూర్తిస్థాయిలో విచారణ జరుపుతాం అని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. ఆదివారం ఉదయం హైదరాబాదులోని చార్మినార్ వద్ద ఓ ఇంట్లో జరిగిన అగ్ని ప్రమాదంలో మృతి చెందిన మృతదేహాలకు పోస్టుమార్టం రాజేంద్రనగర్ నివాసానికి మృతదేహాల్లో తీసుకురావడంతో రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అగ్నిప్రమాదం సంభవించి చిన్నారులతో పాటు మరెందరో మృతి చెందడం చాలా బాధ కలిగించిందని అన్నారు కుటుంబ సభ్యులను పరామర్శించి వారు చెప్పిన కొన్ని అంశాలు పై పూర్తిస్థాయిలో విచారణ జరిపించి చర్యలు తీసుకుంటామన్నారు. రాబోయే కాలంలో ఏ చిన్న సంఘటన కూడా ఈ విధంగా జరగకుండా చర్యలు తీసుకుంటామన్నారు. ఒకే కుటుంబానికి చెందిన ఇంతమంది చనిపోవడం అనేది జీర్ణించుకొని విషయం అన్నారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం తరపున అండగా నిలబడతామన్నారు. ప్రమాదం జరిగిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు ప్రభుత్వం తరపున కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారని, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కూడా ఘటన స్థలంలోనే ఉండి పర్యవేక్షిస్తున్నారు అన్నారు.



## పాతబస్తీ అగ్ని ప్రమాద ఘటన పట్ల మాజీ ఎంపీ నామ దిగ్భ్రాంతి

**ప్రమాద బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి**

ఖమ్మం (క్రైమ్ మిర్రర్ ప్రతినిధి): హైదరాబాద్ పాత బస్తీలోని మీర్ చౌక్ వద్ద ఆదివారం ఉదయం చోటుచేసుకున్న అగ్నిప్రమాదం దురదృష్టకరమని బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు మీడియా కు ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ ఘటనలో 17 మంది అమాయకులు ప్రాణాలు కోల్పోవడం బాధాకరమన్నారు. మృతుల కుటుంబాలకు నామ తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. గాయపడిన వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని అలాగే వారు త్వరగా కోలుకోవాలని నామ ఆకాంక్షించారు. మృతుల కుటుంబాలకు ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని, క్షతగాత్రులకు పరిహారం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు.

## శివని వారి పెళ్లిలో పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి

క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలోని విజయచంద్ర ఫంక్షన్ హాల్ లో జరిగిన తిర్మలాపూర్ గ్రామానికి చెందిన స్కూల్ అసిస్టెంట్ శివని పెంటయ్య కుమారుని వివాహ వేడుకలలో పరిగి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి పాల్గొని నూతన వధూవరులు నందకిషోర్ లక్ష్మి ప్రసన్న నవ దంపతులను ఆశీర్వదించారు. ఈ వివాహ వేడుకలలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డిసిసిబి డైరెక్టర్ కుల్కచర్ల పిఏసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు, కుల్కచర్ల మండల మాజీ ఎంపిపి సత్యహరిచంద్ర, మాజీ ఎంపిపి పరమటి.అంజిలయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడం వెంకటయ్య,నరసింహ నాయక్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చింతకాయల జంగయ్య, సోమలింగం, భీమయ్య,దళిత యువశక్తి యువజన సంఘం మండల ప్రధాన కార్యదర్శి గుండుమల్ల నర్సింలు, పరిగి మున్సిపల్ కౌన్సిలర్ రవి, రాఘవపూర్ మాజీ సర్పంచ్ జగన్, చౌడపూర్ మండల అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పరిగి అశోక్,ఏబి న్యూస్ రిపోర్టర్ శివకుమార్ పాల్గొన్నారు.



# ఆర్టీసీ ఎస్ డబ్ల్యూ ఎఫ్ రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయండి

**-ఖమ్మం డిపో 16వ మహాసభలో ప్రధాన కార్యదర్శి వి ఎస్ రావు పిలుపు**

**-ఖమ్మం డిపో నూతన అధ్యక్ష,కార్యదర్శులు కోశాధికారి ప్రచార కార్యదర్శు ల ఏకగ్రీవ ఎన్నిక**




ఖమ్మం (క్రైమ్ మిర్రర్ ప్రతినిధి) : ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర నాలుగవ మహాసభలు జూన్ 21,22 తేదీల్లో ఖమ్మంలో జరగనున్నాయని రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ కార్మికవర్గం ఎదుర్కొంటున్న సమస్యలు పని పరిస్థితులు గత కార్యక్రమాలను సమీక్షించుకొని భవిష్యత్ కర్తవ్యాలను నిర్దేశించుకునే మహాసభలను ఖమ్మం రీజియన్ లోని ఆర్టీసీ కార్మికులందరి సహాయ సహకారాలతో ఎస్ డబ్ల్యూ ఎఫ్ కార్యకర్తలు జయప్రదం చేయాలని స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటియు అనుబంధం) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విఎస్ రావు పిలుపునిచ్చారు.ఆదివారం ఉదయం ఖమ్మం లో అయినాల రాంబాబు ప్రాంగణం (మంచికంటి హాల్)లో ఎస్ డబ్ల్యూ ఎఫ్ ఖమ్మం డిపో 16వ మహాసభల ప్రారంభ సూచికంగా డిపో అధ్యక్షులు పగిళ్లపల్లి నరసింహారావు అరుణారుణ ఎస్డబ్ల్యుఎఫ్ పతాకాన్ని ఆవిష్కరించారు.ప్రతినిధులందరూ పతాకానికి రెడ్ సెల్యూట్ చేశారు.అనంతరం పగిళ్లపల్లి నరసిం హారావు అధ్యక్షతన జరిగిన మహాసభలో ఎస్.రామలక్ష్మి సంతాప తీర్మానాన్ని ప్రవేశపెట్టగా ప్రతినిధులందరూ నిల్చుని మౌనం పాటించి అమరవీరులకు నివాళులర్పించారు.మహాసభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న వి.ఎస్.రావు ప్రారంభోపన్యాసం చేస్తూ ఆర్టీసీ ఖమ్మం రీజియన్ ఎస్ డబ్ల్యూ ఎఫ్ ఉద్యమానికి విశిష్టమైన స్థానం ఉందని పేర్కొన్నారు.ఖమ్మం రీజియన్ లో కార్మిక సమస్యల పరిష్కారం కోసం స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ స్వతంత్రంగాను, ఎస్డబ్ల్యుఎఫ్ చొరవతో అనేక ఐక్య పోరాటాలు జయప్రదంగా జరిగాయని ఆ పోరాటాలు రాష్ట్ర వ్యాప్తంగా ప్రభావితం అయ్యాయని పేర్కొన్నారు. ఎస్ డబ్ల్యూ ఆవిర్భావం తర్వాత ఉమ్మడి రాష్ట్రంలో మొదటి మహాసభ ఖమ్మం లో జరిగిందని ఆ తర్వాత సుదీర్ఘకాలం తర్వాత 45 సంవత్సరాల అనంతరం ఖమ్మంలో రాష్ట్ర నాలుగో మహాసభలు జరుగుతున్నాయని అందువలన ఎస్డబ్ల్యుఎఫ్ ఉద్యమానికి బలమైన కేంద్రంగా ఉన్న ఖమ్మంలో జరుగుతున్న రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని అందుకోసం ప్రతి ఎస్ డబ్ల్యూ కార్యకర్త పనిలో నిమగ్నం కావాలని నూతన ఖమ్మం కమిటీ మహాసభలు జయప్రదం కోసం శక్తివంచన లేకుండా కృషి చేయాలని సూచిస్తూ నూతన కమిటీకి అభినందనలు తెలిపారు.మహాసభలో ఆత్మీయ అతిథిగా పాల్గొన్న రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రటరీ గడ్డం లింగమూర్తి ప్రసంగిస్తూ జాతీయంగాను రాష్ట్ర స్థాయిలోనూ పాలకులు అవలంబిస్తున్న విధానాలను కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సవాళ్లను గమనించాలన్నారు.నూతన ఖమ్మం డిపో కమిటీ మొత్తం ఖమ్మం డిపో కార్మికులందరికీ అందుబాటులో ఉండాలని నీటిలో చేపల్లాగా కార్మిక వర్గంతో మమేకమై పనిచేయాలని సూచిస్తూ నూతన కమిటీకి అభినందనలు తెలిపారు.

**ఎస్ డబ్ల్యూ ఎఫ్ ఖమ్మం డిపో నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక**

ఖమ్మం డిపో 16వ మహాసభలో నూతన కమిటీ అధ్యక్షులుగా గడ్డం వెంకటయ్య,కార్యదర్శిగా గుగ్గిళ్ల రోశయ్య, కోశాధికారి గా గడ్డం అయోధ్య,ప్రచార కార్యదర్శిగా చెరుకూరి రామకృష్ణ(ఆర్కె నాయుడు) మహిళా కన్వీనర్ గా డి.సరిత లతో పాటు ఆరుగురు ఉపాధ్యక్షులు ఆరుగురు సహాయకార్యదర్శులు మిగతా 10 మంది కమిటీ సభ్యులతో మొత్తం 27 మందితో నూతన కమిటీ కరతాళ ధ్వనులు, హర్షధ్వానాల మధ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతన సహాయ కార్యదర్శి హెచ్చు బసవయ్య వందన సమర్పణ తో ముగిసిన ఈ మహాసభలో రాష్ట్ర ఉపాధ్యక్షులు అల్లంశెట్టి వెంకటేశ్వర్లు,రీజియన్ కార్యదర్శి పిట్టల సుధాకర్,ప్రచార కార్యదర్శి తోకల బాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు మాధవరావు, నాయకులు డి.సరిత,వి.రమేష్,బుగ్గవీటి లింగమూర్తి, వి.వెంకటేష్, సురేష్, ఎండి గౌస్ పాషా,జి.బాబు,ఏ.శ్రీనివాస్,వీరాచారి ,సీతారామయ్య, మీరా సాహెబ్, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.



## నూతన ఎస్ఐని సన్మానించిన దళిత సంఘం నాయకులు

**క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:** వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పోలీస్ స్టేషన్లో బాధ్యతలు స్వీకరించిన నూతన ఎస్ఐ వి.రమేష్ కుమారును కుల్కచర్ల మండల దళిత సంఘం నాయకులు మర్యాద పూర్వకముగా కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షులు తుప్పలి ఆనంద్ కుమార్, ఎమ్మార్పీఎస్ వికారాబాద్ జిల్లా నాయకులు నాగని వెంకట్ రాములు, దళిత యువశక్తి యువజన మండల సంఘం కోశాధికారి శివుని చుక్కయ్య, దళిత యువశక్తి యువజన సంఘం కుల్కచర్ల గ్రామ మాజీ అధ్యక్షులు వెంకటయ్య, పంచాయతీ కార్యదర్శి సాలేటి రవికుమార్, జిల్లా స్వేరో సంఘం ఉపాధ్యక్షులు సాల్విడ్ వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మారుతి కిరణ్ బూనేటీ



**క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: వికారాబాద్ జిల్లా :** కుల్కచర్ల మండలం ముజాహిద్పూర్ గ్రామంలో బీజేపీ బూత్ అధ్యక్షులు జశ్వంత్ సోదరి వివాహ వేడుకల్లో పరిగి నియోజకవర్గ బిజెపి పార్టీ ఇన్చార్జి మారుతి కిరణ్ గోనేటి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా బిజెపి పార్టీ ఉపాధ్యక్షులు కేశవులు,జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ జెమినీ సూర్యకాంతం, బీజేపీ పార్టీ నాయకులు భీమయ్య, బిజేపీ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పోమాల నరేష్, బిజెపి పార్టీ సీనియర్ నాయకులు మంచంపల్లి నరసింహులు,బిజెపి పార్టీ యువ నాయకులు విజయేందర్ రెడ్డి,శ్రీనివాస్, ప్రశాంత్, సంతోష్, అజయ్ గుప్తా, హరి సాయి, సాయి మహరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## అంధకారంలో గుడ్డి దీపం.. మసక చీకట్లో ప్రజల ఇబ్బందులు..

**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):** మండలంలోని వట్టిపల్లి చౌరస్తా కూడలి నందు విద్యుత్ దీపాలు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు.. నాలుగు రోడ్లు ఒకే దగ్గర కలిసే, ఈ కూడలి నందు రాత్రి అయితే చాలు వెలుతురు లేక వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు.. అటుగా వచ్చే వాహనాలు, బాటసారులు కనపడక ఆక్సిడెంట్ లు అయ్యే అవకాశాలు ఎక్కువగా కనపడుతున్నాయి.. నాలుగు వైపులా విద్యుత్ వెలుగులు ఉంటే, ప్రమాదాలు జరగకుండా చాలా వరకు జాగ్రత్త పడవచ్చని అంటున్నారు మండల ప్రజలు.. కూడలి మధ్యలో ఉన్న విగ్రహం చీకట్లో కనపడకపోవడం వల్ల ప్రమాదం పొంచి ఉందంటున్నారు.. అధికారులు పట్టించుకొని విద్యుత్ దీపాలు వేసేలా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు..

# అధికారులు ఆడిందే ఆట..పాడిందే పాట

**-అజీజ్ నగర్ లో అక్రమ నిర్మాణాల జోరు...ఆపేవారే లేరు !**

**-బాధ్యత మరిచి వంత పాడుతున్న సంబంధిత అధికారులు**

**-111జీవో నిబంధనలను తుంగలో తొక్కుతూ పెద్ద పెద్ద కన్వేన్షన్లు కడుతున్నారు**

**-అయినా...నాకేం పట్టింది నా జేబు నిండితే చాలు అన్నట్లుగా అధికారులు...!**

**చేవెళ్ల (క్రైమ్ మిర్రర్):** :సామాన్యుడు ఏదైనా ఒక ఇల్లు నిర్మించాలంటే ఎన్నో అనుమతులుండాలని నీతులు చెప్పే అధికారులు... అదే అంగ బలం,అర్థ బలం ఉన్న బడాబాబులు మాత్రం ఎట్లాంటి అనుమతులు లేకుండా కళ్లేదుటే ఏకంగా కన్వేన్షన్ కడుతున్న అధికారులు మాత్రం ఆడిందే ఆటగా పాడిందే పాటగా అటు వైపు కనీసం కన్నెత్తి కూడా చూడటం లేదు.వివరాల్లోకి వెళితే...మొయినాబాద్ మున్సిపాలిటి పరిధిలోని అజీజ్ నగర్ రెవెన్యూలోని సర్వే సంఖ్య 12లో అనుమతులు లేకుండా భారీ ఎత్తున కన్వేన్షన్ కడుతున్నారు.జోరుగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని అధికారులకు పిర్యాదు చేసిన ..నాకేం పట్టింది నా జేబు నిండితే చాలు అంటూ నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహారిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. అధికారులు జేబు నిండిందే చూస్తున్నారు తప్ప అక్రమ నిర్మాణాలను నిలువరిద్దాం అనే కనీస ఆలోచన సైతం చేయటం లేదని స్థానికులు



ఆరోపిస్తున్నారు.ఇప్పటికైనా వెంటనే అక్రమంగా వెలుస్తున్న భారీ కన్వేన్షన్ కట్టడాలపై అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్

**చౌటుప్పల్, మే 18(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల కేంద్రానికి చెందిన మునుకుంట్ల రమేష్ గౌడ్ కుమారుడు సాయి కుమార్ గౌడ్ వివాహము వలిగొండ రోడ్ శుభం గార్డెన్స్ లో వారి వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్. ఈ కార్యక్రమంలో కొండగిరి గౌడ్, ఉప్పల శ్రీనివాస్, చిలువేరు బుగ్గరాములు, తండ వెంకటేష్, వీరమల్ల వెంకటేష్ పాల్గొన్నారు.



## రావిర్యాల సూరన్ గుట్ట ఎల్లమ్మ రోడ్డుకు త్వరలోనే మోక్షం

**మహేశ్వరం ప్రతినిధి (క్రైమ్ మిర్రర్):** మహేశ్వరం నియోజకవర్గంలోని తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలోని సర్దార్నగర్ నుండి రావిర్యాల వరకు వెళ్లే మార్గంలో ఉన్న సూరన్ గుట్ట ఎల్లమ్మ ఆలయ రోడ్డుకు మోక్షం లభించనుంది. ప్రతి మంగళవారం10,000 నుండి 15,000 వరకు భక్తులు సూర్యగిరి ఎల్లమ్మను దర్శించుకునేందుకు వస్తుండటంతో,రోడ్డు సరిగ్గ లేక ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్న పరిస్థితి నెలకొంది. గత ప్రభుత్వ హయాంలో రెండు కోట్ల రూపాయలతో స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేయగా, రోడ్డు అభివృద్ధికి నాలుగు కోట్ల నిధులు మంజూరయ్యాయి. అయితే ప్రస్తుత ప్రభుత్వం ఆ నిధులను నిలిపివేసిందని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.ఈ నేపథ్యంలో మున్సిపల్ అధికారులతో రోడ్డు అభివృద్ధికి తగిన ప్రతిపాదనలు సిద్ధం చేసి వెంటనే పనులు ప్రారంభించాల్సిందిగా మాజీ మంత్రి అధికారులను ఆదేశించారు. భక్తులకు భద్రత,రవాణా సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా ఈ చర్యలు చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో తుక్కుగూడ మున్సిపాలిటీ అధ్యక్షులు లక్ష్మయ్య ముదిరాజ్, సామ్యూల్ రాజ్, మరియు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా నాగరాజు జన్మదిన వేడుకలు.

**సంస్థాన్ నారాయణపుర్, మే 18(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపుర్ మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం నాయకులు గుండమల్ల నాగరాజు జన్మదిన వేడుకలను మిత్రులందరు ఘనంగా నిర్వహించడం జరిగింది.వేడుకల్లో పాల్గొన్న మిత్రులు మాట్లాడుతూ ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు ఆ భగవంతుని ఆశీస్సులతో కలకాలం జీవించాలని ఆశీర్వదిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు తెలంగాణ బిక్షం,బిఆర్ఎస్ పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గుండమల్ల సతీష్ కుమార్, మాజీ వార్డు సభ్యులు చిలువేరు శంకర్, ప్రముఖ చిత్ర కళాకారుడు మందుగుల శ్రీనివాస్ ,పత్రికా రిపోర్టర్లు శికిలమెట్ల ప్రభాకర్, వీడెం సాయికిషోర్ నేత, చిలువేరు జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

